క్లుప్తంగా

రోజూ యోగా చేయాలి



మాట్లాడుతున్న జడ్జి అనిత

నర్సాపూర్: ప్రజలు యోగా ఆసనాలు అలవ ర్చుకొని, ఆరోగ్యంగా ఉండాలని జూనియర్ సివిల్ జడ్జి మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ కె.అనిత చెప్పారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ ఆదేశాల మేరకు శుక్ర వారం యోగా డే సందర్భంగా కోర్టు ఆవ రణలో యోగా ఆసనాలు వేశారు. యోగాతో శారీరక, మానసిక స్థితిని మెరుగు పర్చుకో వాలన్నారు. కార్యక్రమంలో యోగా గురువు సురేందర్‌గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, న్యాయవాదులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీటీసీల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో చేగుంట ఎంపీటీసీలు

చేగుంట(తూప్రాన్): మండల ఎంపీటీసీల ఆత్మీయ సమ్మేళనం ఎంపీపీ మాసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. ఈనెలలో ఎంపీటీసీల పదవీ కాలం ముగియనుండగా అందరు ఎంపీ టీసీలను మండల పరిషత్ కార్యాలయానికి పిలిచి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చిన్నా రెడ్డి, ఎంపీటీసీలు హోలియా, రవి, శ్రీనివాస్, గణేశ్, నవీన్, వెంకటలక్ష్మి, భాగ్యమ్మ, కవిత, శోభ, లత, కోఆప్షన్ మెంబర్ మొహమూద్ అలీ మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా కన్యకాపరమేశ్వరీ ఆలయ వార్షికోత్సవం



108 కలశాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుం టలోని కన్యకాపరమేశ్వరీ ఆలయ వార్షికోత్స వాలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సంద ర్భంగా మహిళా భక్తులు 108 కలశాలను అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని హనుమాన్ ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకెళ్లారు. అమ్మవారికి అభిషేకం చేసి, దేవత మూర్తుల ఆవాహణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రాజేశ్వర్, హన్మయ్య, నగేశ్, మహేశ్, కూనరా ములు, భక్తులు పాల్గొన్నారు.

సన్మానం



రేగోడ్‌లో గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్‌ను సన్మానిస్తున్న ఖాతాదారులు

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలోని ఆంధ్రప్ర దేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ సయ్యద్ మున్నా ఖమ్మంకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు శుక్రవారం బ్యాం కు ఖాతాదారులు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గున్న వెంకటేశం గుప్తా, నిఖిల్ గౌస్ పాటిల్ తదితరులు ఉన్నారు

జాతీయ ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక



నిక్షిత



జెస్సిక

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ చదువుతున్న ఇద్దరు విద్యార్థులు నిక్షిత, జెస్సిక నేషనల్ మిన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్ (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ జయప్రకాశ్ శుక్రవారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 61 మంది విద్యా ర్థులు ఈ ఉపకార వేతనాలకు ఎంపిక కాగా.. అందులో ఇద్దరు విద్యార్థులు మోడల్ స్కూల్ రేగోడ్ నుంచి ఎంపికయ్యారని చెప్పారు. ఈ ఉపకార వేతనాలకు ఎంపికైన విద్యార్థులకు 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు నాలుగేళ్ల పాటు సంవత్సరానికి రూ.12వేలు చొప్పున మొత్తం రూ.48వేలు ఉపకారవేతనంగా అంది స్తారన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.



నర్సాపూర్ రూరల్: జక్కపల్లి స్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



శివ్వంపేటలో యోగా ఆకారంలో విద్యార్థులు



పాపన్నపేట జూనియర్ కళాశాలలో ..

యోగాతో మానసిక ప్రశాంతత

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొ న్నారు. ఆయా గ్రామాల్లో, పాఠశాలల్లో విద్యార్థులు ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా కొందరు వక్తలు మాట్లాడుతూ.. ప్రతీరోజు యోగా చేస్తే మానసికంగా, శారీరకంగా సం పూర్ణ ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటామన్నారు. ప్రశాంతంగా జీవించడానికి, ఒత్తిడిని తగ్గించే ఔషదంగా పనిచేస్తుందని యోగా ప్రాముఖ్యతను వివరించారు.



వెల్దుర్తి కేజీబీవీలో..



పెద్దశంకరంపేటలో ..



శివ్వంపేటలో ..



కౌడిపల్లి(నర్సాపూర్): ధర్మసాగర్‌లో..



వెల్మకన్న ఉన్నత పాఠశాలలో..



చిన్నశంకరంపేటలో..



నర్సాపూర్: నిత్య జీవన యోగా కేంద్రంలో ..



చేగుంట(తూప్రాన్): వడియారం పాఠశాలలో..



టేక్మాల్ మోడల్ స్కూల్‌లో..



మనోహరాబాద్ ఉన్నత పాఠశాలలో..



తూప్రాన్‌లో..



కొల్చారం(నర్సాపూర్): ఎనగండ్ల పాఠశాలలో..



చిలప్‌చెడ్(నర్సాపూర్): ఫైజాబాద్‌లో..

అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్య అందిస్తాం

ఐసీడీఎస్ పీడీ బ్రహ్మాజీ



అల్లాదుర్గం కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న పీడీ బ్రహ్మాజీ

అల్లాదుర్గం(మెదక్): అంగన్‌వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెడుతున్నట్లు ఐసీడీఎస్ పీడీ బ్రహ్మాజీ అన్నారు. శుక్రవారం మండల పరి ధిలోని ముస్లాపూర్ గ్రామంలో పూర్వ ప్రాథమిక విద్య, కరదీపిక ప్రియదర్శిని పాఠ్యపుస్తకాలపై అం గన్‌వాడీ టీచర్లకు శిక్షణ అందించారు. అల్లాదుర్గం ఐసీడీఎస్ కార్యాలయాన్ని పీడీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేం ద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో విద్యార్థుల్లో నైపుణ్యం పెరగడంతో పాటు మంచి విద్య అందు తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నా రులకు ఆడుతూ పాడుతూ ఆప్యాయతతో పలక రిస్తూ ఆహ్వానించాలన్నారు. చిన్నారులకు నాణ్య తతో కూడిన పోష్టికాహారం అందిస్తున్నట్లు తెలి పారు. అంగన్‌వాడీ టీచర్లు విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వై జర్లు పాల్గొన్నారు.

నేడు గవ్వలపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని గవ్వలప ల్లిలోని 133 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో మరమ్మ తులు నిర్వహిస్తున్నందున శనివారం విద్యుత్ సరఫ రాను నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ సతీష్‌బాబు తెలిపారు. గవ్వలపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని గవ్వల పల్లి, ఎస్.కొండాపూర్, అంబాజీపేట, సంగాయిప ల్లి గ్రామాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తు న్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయం గమనించి సహకరించాలని కోరారు.

రిటైర్డ్ ఉద్యోగుల ఉపాధ్యాయ సంఘం నాయకుడు మృతి

నర్సాపూర్ రూరల్: నర్సా పూర్ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం నాయకుడు ప్రభు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు.



ప్రభు (ఫైల్)

కొత్తచెరువుతండాలో భక్తిశ్రద్ధలతో బోనాలు



కొత్తచెరువుతండాలో బోనాల ఊరేగింపులో భక్తులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొత్తచెరువ తండాలో శుక్రవారం గిరిజన మహిళలు అమ్మవా రికి భక్తి శ్రద్ధలతో ఘనంగా బోనాలు తీసి, మొక్కు లు చెల్లించుకున్నారు. తండాలోని శ్రీజగదాంబ మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆలయం ద్వి తీయ వార్షికోత్సవాలు ముంగి దేవగిరి మహారాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవా ల్లో భాగంగా మహిళలు సాంప్రదాయ దుస్తువులు ధరించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కే కిషన్, ఎస్ కిషన్, మాజీ సర్పంచ్ పద్మ దూద్యనాయక్, విద్యుత్‌శాఖ ఏడీ దశరథ్, నాయ కులు కోంటియ, చంద్రు, దేవిసింగ్, గోపాల్, శం కర్, ఎస్ దశరథ్, బద్యనాయక్ పాల్గొన్నారు.

‘బ్లాక్ మెయిల్ బారి నుంచి రక్షించండి’

నర్సాపూర్: తనను బ్లాక్ మెయిల్ బారి నుంచి రక్షిం చాలని మండలంలోని చిన్నచింతకుంట మాజీ సర్పంచ్ సురేష్‌గౌడ్ శుక్రవారం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ గ్రామంలో కొందరి మధ్య ఇటీవల తలెత్తిన సమస్యపై తమ గ్రామస్తులు పంచాయతీ పెట్టారని, పంచాయతీలో మాట్లాడేందుకు తనను గ్రామ పెద్దలు పిలిస్తే వెళ్లానని చెప్పారు. కాగా నర్సాపూర్‌కు చెందిన ఓ యూట్యూబ్ నిర్వాహకుడు తనకు ఫోన్‌చేసి గ్రామంలో పంచాయతీలు చెప్పొద్దని చెప్పినా.. వినిపించుకోకుండా పంచాయతీ చెప్పడానికి ఎం దుకు వెళ్లావంటూ తనను బెదిరిస్తున్నాడని వివరిం చారు. పలువురు గ్రామస్తులతో కలిసి ఆయన పోలీ సులకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో గ్రామ స్తులు పోచయ్య, నర్సింలు, దశరథ, లింగయ్య, మొగులయ్య, శ్రీనివాస్ ఉన్నారు.



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న మాజీ సర్పంచ్, గ్రామస్తులు

జయశంకర్‌కు ఘన నివాళి



మెదక్ మున్సిపాలిటీ: జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మెదక్ మున్సిపాలిటీ: మెదక్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ వర్ధంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జగపతి, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు పూలమాలలు వేసి నివా ళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి కృ ష్ణగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు శ్రీనివాస్, భీమరి కిశోర్, నాయకులు కిషన్, నగేష్ మహమ్మద్, దత్తు, వేణు తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్ (మెదక్): మండల కేంద్రంలోలో తెలం గాణ సిద్ధాంత కర్త ప్రొ జయశంకర్ విగ్రహానికి నివాళులర్పించిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు వీరప్ప, నాయకులు సిద్ధయ్య, భాస్కర్, రవి, సుధాకర్, కిషన్, రమేశ్ నాయక్, సాయిలు, సురేష్, గోవిందా చారి, సాయిబాబా, కిష్టయ్య, యాదగిరి, రాజు నాయక్, వెంకట చారి, చంద్రశేఖర్, వసంత్, నర్సింలు, పవన్, రామన్న పాల్గొన్నారు.

తూప్రాన్: పట్టణంలో ప్రొ. జయశంకర్ వర్ధంతి వేడుకలను విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సతీష్‌చారి, శ్రీధర్ చారి, రామచంద్రం, నారాయణ చారి, దామోదర్‌రెడ్డి, మన్నె శ్రీనివాస్, మామిడి శ్రీనివాస్ తో పాటు తది తరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ ఇంటింటి సర్వే పరిశీలన



భగీరథ ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిప ల్లిలో మిషన్ భగీరథ ఇంటింటి సర్వేను ఎం పీడీఓ శ్రీనివాస్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ.. ప్రతీ కుంటుబాన్ని సర్వే చేయాలని చెప్పారు. మంచినీరు అవసరమైన కుటుంబాలు ఉంటే నల్లా కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. అన్ని గ్రామాల్లో సర్వేను త్వరగా పూర్తి చేయాల న్నారు. కార్యక్రమంలో కారోబార్ ఎల్లం తదిత రులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంట మోడల్ పాఠశాల కళాశాలలో ఇంగ్లీష్ బోధిం చేందుకు గెస్ట్ టీచర్ కోసం దరఖాస్తులు స్వీక రిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భూపాల్‌రెడ్డి ఒక ప్రక టనలో తెలిపారు. ఇంగ్లీష్ బోధించేందుకు ఎం ఏ ఇంగ్లీష్ బీఈడీ పూర్తి చేసిన అభ్యర్థులు 24 వరకు మోడల్ పాఠశాలలో దర ఖాస్తులు చేసు కోవాలన్నారు. బోధన అనుభవం డెమో ఆధారంగా పాఠశాలలో గెస్ట్ టీచర్‌గా చేర్చుకో నున్నట్లు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

మిరుదొడ్డి(దుబ్బాక): విద్యార్థులను అన్ని రం గాల్లో రాణించేలా తీర్చిదిద్దడానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేం ద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సొం త ఖర్చుతో నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కారాదన్నారు. విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సన్మార్గంలో నడిచేలా ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. కాగా పాఠశాలకు రూ. 10 వేల విలువ కలిగిన మైక్‌సెట్‌ను కానుకగా అం దించిన మండల నోడల్ అధికారి అంజ య్యను శాలువాతో సన్మానించారు.

డబుల్‌బెడ్రూం ఇళ్ల కోసం రాస్తారోకో

- తహసీల్దార్, మున్సిపల్ కార్యాలయాల ఎదుట నిరుపేదల ధర్నా



రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తున్న నిరుపేదలు

రామాయంపేట(మెదక్): మున్సిపాలిటీ పరిధిలో డబుల్‌బెడ్రూం ఇళ్లకోసం నిరుపేదలు శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. వరుసగా రెండో రోజుకూడా వారి ఆందోళన కొనసాగింది. ముందుగా వారు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. వీరికి బీజేపీ నాయకులు మద్దతు ఇచ్చారు. అనంతరం వారు మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని అక్కడ బైఠాయించారు. అక్కడ అధికారులు అందుబాటులో లేకపోవడంతో బస్టాండ్ ఎదుట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. తమకు న్యాయం జరగనిదే ఇక్కడి నుంచి కదలమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకుడు శంకర్‌గౌడ్ మాట్లాడుతూ.. డబుల్ బెడ్రూం ఇళ్ల మంజూరు విషయమై గత ప్రభుత్వం నిరుపేదలను మోసగించిందని ఆరోపిం చారు. న్యాయమైన వారి డిమాండ్‌కు తాము సం పూర్ణంగా మద్దతు తెలుపుతున్నామన్నారు. 56 గృ హాలను అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. దీంతో పోలీసులు శంకర్‌గౌడ్‌ను అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు. ఆందోళనకారులు సైతం పోలీస్‌స్టేషన్‌కు తరలివెళ్లారు. అనంతరం కొద్ది సేపటికి వారిని వది లేశారు.

కనులపండువగా ఏరువాక పౌర్ణమి



మర్పల్లిలో హనుమాన్ ఆలయం చుట్టూ ఎడ్లతో ప్రదక్షిణలు చేస్తున్న రైతులు

రేగోడ్(మెదక్): మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం ఏరువాక పౌర్ణమి పండుగను ప్రజలు, రైతులు ఘనంగా జరుపుకొన్నారు. మర్పల్లి గ్రామం లో రైతులు తమ ఎద్దులను రంగులతో అలంకరిం చారు. అనంతరం హనుమాన్ ఆలయం చుట్టు ఎద్దులతో ప్రదక్షిణలు చేశారు.

గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

కౌడిపల్లి(నర్సాపూర్): పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. మండ లంలోని మహ్మద్‌నగర్‌లో గ్రామసభకు ఎంపీడీఓ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు కొన్ని నెలలుగా వేతనాలు ఇవ్వడంలేదని పారిశుద్ధ్య కారి ్మకులు పనులకు రావడంలేదన్నారు. దీంతో గ్రామస్తుల సమక్షంలో వారిని పిలిపించి మాట్లా డారు. ప్రభుత్వం త్వరలో వేతనాలు మంజూరు చేస్తుందని, అప్పటివరకు పనులు చేయాలని చెప్పారు. దీంతో కార్మికులు పనులు చేసేందుకు అంగీకరించారు. గ్రామంలో మంచినీటి సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పుణ్యదాస్, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఏఎస్ ఎం మజీదబేగం, రమేశ్, నాయకులు రఘు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ